

క్రైస్తవ మాసపత్రిక
క్రై పా వా క్యే ము
www.preachers training school.in
సెప్టెంబరు
2025
SONY

Editor:
**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .

1. మీ కిరీటములునపహరింపకుండునట్లు జాగ్రత్తపడుడి - పి. చంద్రశేఖర్

2. జ్ఞానము కట్టుకున్న నివాసము - డి. శ్రీధరరావు

3. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 143 - కె. సంధ్యారాణి

4. 2 యోహాను 9 - కె.జి. కుమార్

**OWNERSHIP INFORMATION:**

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication<br>& Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711
రవీంద్రనగర్, తూరంగి
కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125
Email: kedarisetti_2000@yahoo.com
Website: www.preacherstrainingschool.in

# కృపావాక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 28 సెప్టెంబరు 2025 సంచిక 9


## మీ కిరీటములు నపహరింపకుండునట్లు జాగ్రత్తపడుడి


పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240


ప్రభువునందు ప్రియమైన కృపావాక్యము పాఠకులకు ప్రేమపూర్వక వందనములు. “నేను త్వరగా వచ్చుచున్నాను; ఎవడును నీ కిరీటము నపహరింపకుండునట్లు నీకు కలిగినదానిని గట్టిగా పట్టుకొనుము” (ప్రక. 3:11). ప్రియమైన సహోదరి సహోదరులారా ఈ వాక్యభాగమును మనము గమనించినచో ఎవడును నీ కిరీటము నపహరింప కుండునట్లు అని కలదు. ఈ వచనమునందు కిరీటము అను మాట గలదు. కిరీటము ఘనతకు, గౌరవమునకు గుర్తుగా యున్నది. కిరీటము రాజులు, రాణులు, రాజకుమారులు, కుమార్తెలు ధరించెదరు. మిక్కిలి విలువగల వజ్రములతో పొదగబడిన శుద్ధ సువర్ణ కిరీటములు రాజవంశీకులు ధరించెదరు. ఈ వచనమునందు నపహరింపకుండునట్లు అను మాట కలదు అనగా కిరీటమును దొంగిలించు దొంగ ఒకడు కలడు అని అర్ధము. దేవుడు మనకిచ్చు కిరీటములను దొంగిలించు దొంగలు కలరు కనుక మనము జాగ్రత్త కలిగియుండవలెనని ప్రభువు హెచ్చరించెను.

బైబిలునందు అనేక కిరీటములు గలవు వాటిని దొంగిలించు దొంగలు కూడా కలరు. కనుక మనము అప్రమత్తముగా ఉండుట అవశ్యము. కిరీటములను నపహరించు దొంగ ఎవడో మనము గుర్తించగలిగినచో దేవుడు మనకిచ్చు

కిరీటములను దక్కించుకొందుము. ప్రియపాఠకులారా దేవుడు మనకు ఇచ్చు ఐదు రకములైన కిరీటములు మరియు వాటిని నపహరించు దొంగలను గూర్చి మనము పరిశుద్ధ గ్రంథములో పఠించుదము.

1. **<u>అక్షయ కిరీటము (Imperishable Crown)</u>:-** "మరియు పందెమందు పోరాడు ప్రతివాడు అన్ని విషయములయందు మితముగా ఉండును. వారు (క్రీడాకారులు) క్షయమగు కిరీటమును పొందుటకును, మనమైతే అక్షయమగు కిరీటము పొందుటకును మితముగా ఉన్నాము" అని అపొస్తలుడైన పౌలు కొరింథీ క్రైస్తవులను హెచ్చరించెను (1 కొరి. 9:24-25). క్రైస్తవుని ఒక క్రీడాకారునితో పోల్చెను. "పందెపు రంగమందు పరుగెత్తువారందరు పరుగెత్తుదురు గాని యొక్కడే బహుమానము పొందునని మీకు తెలియదా? అటువలె మీరు బహుమానము పొందునట్లుగా పరుగెత్తుడి" (1 కొరి. 9:24). పరుగు పందెములో నెగ్గినవానికి ఇచ్చు కిరీటము క్షయమైపోవును. విజయవంతమైన క్రైస్తవ జీవితము జీవించువారికి క్రమశిక్షణ గల క్రైస్తవునిగా జీవించువారికి ప్రభువు నాశనముకాని అక్షయ కిరీటమును ధరింపజేయును. ఈ లోకము ఒక క్రీడాస్థలము (స్టేడియం) ప్రతి క్రైస్తవుడు ఒక క్రీడాకారుడు కనుక మనము విజయము పొందునట్లుగా పరిగెత్తాలి. ఈ అక్షయ కిరీటమును దొంగిలించు దొంగ ఎవరనగా "అమితము" క్రీడాకారులు ఆహారమును మితముగా తిందురు, మితముగా మాట్లాడెదరు, మితముగా నిద్రించెదరు. ఎక్కువ సమయము వ్యాయామం, సాధకము కొరకు ఉపయోగింతురు. కొందరు గృహములో వ్యాయామ పరికరములు కల్గియుందురు. తమ శరీరమును ఆరోగ్యముగా ఉంచుకొనుట కొరకు అనుదినము వాటిని వినియోగింతురు. మన ఆత్మీయ జీవితము ఆరోగ్యముగా ఉండుట కొరకు అన్ని విషయములలో మితముగా ఉండవలెను. "శరీరసంబంధమైన సాధకము కొంచెము మట్టుకే ప్రయోజకరమగును గాని దైవభక్తి యిప్పటి జీవము విషయములోను రాబోవు జీవము విషయములోను వాగ్దానముతో కూడినదైనందున అది అన్ని విషయములలో ప్రయోజనకరమగును" (1 తిమో. 4:8). మనము మాట్లాడుటలో మితముగా ఉండాలి (కొల. 4:6, ఎఫె. 5:4). "విస్తారమైన మాటలలో దోషముండక మానదు తన పెదవులను మూసికొనువాడు

బుద్ధిమంతుడు" (సామె. 10:19). ఆహారము అమితముగా తినకూడదు (సామె. 23:1-2). మితముగా తినాలి. "మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తవలెననిన మనము అమితముగా కాక మితముగా (హెబ్రీ 12:1-2) ఉంటే "అమితము" అనే దొంగ మన కిరీటమును దొంగిలించలేడు.

2. జీవ కిరీటము (The Crown of Life):- శోధనలు జయించేవారికి ఈ కిరీటము ఇవ్వబడును "శోధన సహించువాడు ధన్యుడు; అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్ధానము చేసిన జీవకిరీటము పొందును" (యాకో. 1:12-13). పై వచనములనుబట్టి ఇక్కడ మనకు జీవకిరీటము ఉన్నది. జీవకిరీటమును దొంగిలించుటకు "శోధన" అను దొంగ పొంచి యున్నాడు జాగ్రత్త. మరణం వరకు నమ్మకముగా ఉన్నవారికి జీవకిరీటము ఇచ్చెదనని ప్రభువు వాగ్ధానము చేసెను "ఇదిగో మీరు శోధింపకుండునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు పది దినములు శ్రమ కలుగును; మరణమువరకు నమ్మకముగా ఉండుము, నేను నీకు జీవకిరీటమిచ్చెదను" (ప్రక. 2:10). యోసేపు, దానియేలు, యోబు వీరి జీవితములలో అనేక శ్రమలను, శోధనలను ఎదుర్కొని శోధన అను దొంగ నుండి తమ్మును తాము కాపాడుకొనిరి ఇట్టివారు జీవకిరీటము పొందుటకు యోగ్యులే. "యోసేపు దాసుడుగా అమ్మబడెను. వారు సంకెళ్ళచేత అతని కాళ్లు నొప్పించిరి ఇనుము అతని ప్రాణమును బాధించెను" (కీ. 105:17-18). "నేను నడచు మార్గము ఆయనకు తెలియును ఆయన నన్ను శోధించిన తరువాత నేను సువర్ణమువలె కనబడుదును" అని యోబు చెప్పెను (యోబు 23:10). ఏదైనా శ్రమ, కష్టము ఆపద సంభవించినప్పుడు మన జీవితాల్లో ఏదైనా పాపము, అవిధేయత వుందేమోనని పరీక్షించుకోవడం మంచిదేగాని కొన్నిసార్లు మనలను విశ్వాసంలో స్థిరపర్చేందుకు, ఆత్మీయముగా బలపర్చేందుకు కూడ ప్రభువు మన జీవితాల్లో శ్రమలను అనుమతిస్తాడు. అయినను మనము ఆయనను మహిమపర్చడం నేర్చుకోవాలి (యోబు 1:21-22, 42:12-16, ప్రక. 3:20-21, కీ. 95:9-10). శోధన అను దొంగను తరిమివేయాలి.

3. నీతి కిరీటము (The Crown of righteousness):- అపొస్తలుడైన పౌలు ఈలాగున చెప్పెను మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని,

విశ్వాసము కాపాడుకొంటిని. ఇకమీదట నా కొరకు నీతికిరీటముంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించువారికందరికిని అనుగ్రహించును (2 తిమో. 4:7-8). ఈ నీతి కిరీటము క్రీస్తు రాకడవరకు నమ్మకముగా ఉన్న క్రైస్తవులకు ఇవ్వబడును. నీతి కిరీటమును మనయొద్ద నుండి దొంగలించువాడు అవిశ్వాసము అనే దొంగ. త్రోవ ప్రక్కనుండువారు, వారు వినువారు గాని నమ్మి రక్షణ పొందకుండునట్లు అపవాది వచ్చి వారి హృదయములో నుండి వాక్యము మెత్తికొనిపోవును (మార్కు 16:14, లూకా 8:12, హెబ్రీ 12:1-2, లూకా 24:25, 2 తిమో. 4:7-8). "నేనిప్పుడే పానార్పణముగ పోయబడుచున్నాను నేను వెడలిపోవుకాలము సమీపమై యున్నది. మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని. ఇకమీదట నా కొరకు నీతికిరీటముంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించువారికందరికిని అనుగ్రహించును" నీతి కిరీటము దొంగిలించు దొంగ "అవిశ్వాసము" నమ్మకముగా ఉన్న క్రైస్తవులకు ఈ కిరీటమును ప్రభువు ఇచ్చును.

4. **మహిమ కిరీటము (The Crown of glory):-** "ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటము పొందుదురు" (1 పేతు. 5:4). చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి; మీరందరు ఎదుటివాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి, దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును. ఈ వచన భాగములో మహిమ కిరీటమును అపహరించు దొంగ "అహంకారము". ఈ కిరీటము సంఘమును చక్కగా పాలించు సంఘ పెద్దలకు ప్రధానకాపరి ఇచ్చు కిరీటము.

"అహంకారము గలవానికంటె శాంతము గలవాడు శ్రేష్ఠుడు" (ప్రసంగి 7:8)

"అహంకారులై యుండకుడని అహంకారులకు నేను ఆజ్ఞ ఇచ్చుచున్నాను (కీ. 75:4)

"అహంకార దృష్టి గలవారిని గర్వించిన హృదయము గలవారిని నేను సహింపను" (కీ. 101:5).

"గర్వహృదయులందరు యెహోవాకు హేయులు నిశ్చయముగా వారు శిక్ష నొందుదురు" (సామె. 16:5).

ఒకసారి కుండను ఎవరో అడిగారట .... నీవు ఎలాంటి పరిస్థితుల్లో అయినా చల్లగా (ప్రశాంతముగా) ఉంటావు కదా ఇది ఎలా సాధ్యం? అని అప్పుడు కుండ నేనప్పుడూ ఒకటే గుర్తుపెట్టుకుంటాను. నేను వచ్చింది మట్టిలోంచి .... వెళ్ళేది మట్టిలోనికి మధ్యలో ఆవేశం, గర్వం, అహంలాంటివి అవసరమా? అని చిరునవ్వుతో జవాబిచ్చింది. మనం అహంకారము కల్గిఉంటే మహిమ కిరీటమును కోల్పోతాము.

5. **<u>అతిశయ కిరీటము (The Crown of Joy)</u>:-** "ఏలయనగా మా నిరీక్షణయైనను ఆనందమైనను అతిశయ కిరీటమైనను ఏది? మన ప్రభువైన యేసుయొక్క రాకడ సమయమున ఆయన యెదుట మీరే గదా! నిశ్చయముగా మీరే మా మహిమయు ఆనందమునై యున్నారు" (1 థెస్స. 2:19-20). ఆత్మలను సంపాదించేవారు ఈ కిరీటము పొందుదురు. అతిశయ కిరీటము దొంగిలించు దొంగ ఎవరనగా "అవమానం" "నిర్లక్ష్యము" "జ్ఞానము గలవారు ఇతరులను రక్షించెదరు" (సామె. 11:31, దాని. 12:3, లూకా 15:10, హెబ్రీ 2:3, 12:2, 1 థెస్స. 5:19). ఆత్మల సంపాదనను నిర్లక్ష్యము చేయకండి అవమానములు ఎదురైనా సంతోషముతో సువార్త ప్రకటించుటకు తీర్మానించుకొందము. అతిశయ కిరీటమును పొందుట కొరకు ప్రయాసపడుదుము.

6. **<u>ముండ్ల కిరీటము (A Crown of thorns)</u>:-** "ఆయనకు ఊదారంగు వస్త్రము తొడిగించి, ముండ్ల కిరీటమును ఆయన తలమీద పెట్టిరి" (మార్కు 15:16-17). ప్రియమైన పాఠకులారా మన తలమీద ఐదు కిరీటములు ధరింపజేయుట కొరకు యుక్తకాలములయందు భక్తిహీనుల కొరకు ఆయన ముళ్ళకిరీటము ధరించెను. ప్రభువు మనలను రక్షించుట కొరకు తన ప్రాణమును అర్పించెను. దేవుడు మనకిచ్చు కిరీటములను ఎవడును అపహరింపకుండునట్లు జాగ్రత్త వహించుడి. అందరికి వందనములు.

* * *

# జ్ఞానము కట్టుకున్న నివాసము

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవాక్యము:** సామె. 9:1, ఎఫె. 4:4-6

**పరిచయము:**

ప్రభువునందు ప్రియులైన కృపావాక్యము పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. మన వాక్య ధ్యాన అంశము "జ్ఞానము కట్టుకున్న నివాసము" ఏదైన భవంతి పెద్ద నిర్మాణము కట్టుట చెప్పటినప్పుడు వాటికి పునాది, స్తంభములు చాలా అవసరము. ఈ రెండు లేకుండా ఆ కట్టడము నిలువబడదు. అందువలన ఈ రెండు చాలా అవసరము అని మనము గ్రహించాలి. అలాగునే ప్రభువైన యేసుక్రీస్తు కట్టిన సంఘము 7 ప్రధాన స్తంభములపై ఆధారపడి కట్టబడింది. జ్ఞానము అనగా ప్రభువైన యేసుక్రీస్తు (1 కొరి. 1:31).

## I. ఎఫె. 4:4-6 వచనములలో ప్రభువు కట్టుకున్న స్తంభములను మనము పరిశీలింతుము:

1. **శరీరమొక్కటే:** అనగా సంఘము ఒక్కటే క్రీస్తుప్రభువుకు అనేక శరీరములు లేవు ఆయనకు ఒక్కటే శరీరము అనగా సంఘము ఒక్కటే (కొల. 1:18, ఎఫె. 1:23).

2. **ఆత్మయు ఒక్కడే:** పరిశుద్ధాత్మ (అపొ.కా. 2:38) బాప్తిస్మము పొందిన తరువాత పరిశుద్ధాత్మ వరము ఇవ్వబడుచున్నది. అందువలన సంఘము అను శరీరమునకు కలుపబడుచున్నాము. రక్షణ పొందుచున్నవారిని దేవుడు సంఘమునందు చేర్చుచుండెను (అపొ.కా. 2:47). కనుక ఆత్మయు ఒక్కడే.

3. **నిరీక్షణ ఒక్కటే:** క్రైస్తవుడుగా మంచి నిరీక్షణ కలిగి జీవించవలసినవాడై యున్నాడు మరణమువరకు నిరీక్షణ కలిగిఉండాలి (కొల. 3:1, హెబ్రీ 7:19). మన నిరీక్షణకు ప్రతిఫలము కలుగును. క్రీస్తునందు ఉన్న నిరీక్షణను కోల్పోకూడదు. సంఘములో ఉన్న ప్రతి విశ్వాసికి నిరీక్షణ ఎంతో అవసరము. క్రీస్తు రెండవసారి వచ్చినప్పుడు రాజ్యమును తండ్రికి అప్పగించును (1 కొరి. 15:24). అట్టి మంచి నిరీక్షణ కలిగి ఉండవలసినవారమై యున్నాము.

4. **ప్రభువు ఒక్కడే:** పరిపాలించువాడు, సంఘమును పరిపాలించువాడు ప్రభువుయొక్క అధికారము, ఆ దినములో సంఘము నిర్వహించబడుచున్నది. సంఘమునకు శిరస్సు ఆయనే (కొల. 1:18). ఆయన నుండి సర్వశరీరము అతుకబడి పరిపాలించబడుచున్నది (ఎఫె. 4:16).

5. **విశ్వాసమొక్కటే:** ప్రభువు మనకు అనుగ్రహించినది ఒక్కటే విశ్వాసము. దానిని కలిగి ప్రతి క్రైస్తవుడు సంఘములో నమ్మకముగా ముందుకు సాగిపోవాలి (హెబ్రీ 11:1,6). ఆయనయందు విశ్వాసముంచువారికి తీర్పు తీర్చబడును (యోహా. 3:18). కనుక తీర్పునుండి తప్పించుకొనుటకు మనము సరియైన విశ్వాసము కలిగిఉండవలెను.

6. **బాప్తిస్మము ఒక్కటే:** బాప్తిస్మము అనగా "ముంచబడుట" పాతిపెట్టబడుట అనే అర్ధములను ఇచ్చుచున్నది. అనగా ఎవరైన క్రీస్తుసంఘమునందు చేర్చబడాలి అంటే ముందు బాప్తిస్మము ద్వారా పాపక్షమాపణ పొందాలి. అప్పుడు సంఘమునందు చేర్చబడును (అపో.కా. 2:38-47). మనుష్యులు ప్రవేశపెట్టిన బాప్తిస్మములు అనేకమైనవి ఉన్నవి వాటివలన పాపక్షమాపణ కలుగదు. క్రీస్తుప్రభువుచే ఆజ్ఞాపించబడిన దాని ప్రకారము చేయువారికి మాత్రమే పాపక్షమాపణ కలుగుచున్నది (మార్కు 16:16, మత్త. 23:18-20). "లేచి ఆయన నామము బాప్తిస్మము పొంది నీ పాపములు కడిగివేసుకొనుము" (అపో.కా. 22:16) కావున సంఘములోనికి ప్రవేశించుటకు, చేర్చబడుటకు బాప్తిస్మము చాలా అవసరము పొందకుండా సంఘమునందు చేర్చబడలేవు

7. **దేవుడు ఒక్కడే:** ఆయన సృష్టికర్త ఆయన లేకుండా ఏదియు కలుగలేదు (కీ. 100:1-5, హెబ్రీ 1:1-2). ఆయన ద్వారానే సమస్తము కలిగెను (యోహా. 1:3). ప్రపంచములు ఆయన ద్వారానే నిర్మితమాయెను "దేవుడు సంఘమునకు నిర్మాణకుడు" "దేవుడే మానవుని రక్షణకు కారకుడు" (హెబ్రీ 5:10). "దేవుడే సమస్తమును నిర్వహించుచున్నాడు" (ఎఫె. 3:11, హెబ్రీ 1:3). భూమియు దాని పరిపూర్ణతయు యెహోవాయే (1 కొరి. 10:26). పరిపాలించువాడు, నిర్వహించువాడు, చూచువాడు, సంరక్షించువాడు తన మహత్తుగల మాటచేత సమస్తము చేయువాడు "ఆదియు అంతము ఆయనే"

(ప్రక. 21:6, 22:13). అల్ఫాయు, ఓమెగయు అయనే. ఆయన లేకుండా ఏమియు లేదు, ఉండబోదు.

కావున ప్రియమైనవారలార ఏలాంటి సంఘములో నీవు సభ్యుడువుగా ఉన్నావు "జ్ఞానము కట్టుకున్న ఏడు స్తంభములను గూర్చి నీవు ఆలోచించావా? "జీవముగల దేవుని సంఘములో ఉన్నావా" క్రీస్తు కట్టుకున్న నివాసముయొక్క స్తంభములు వెండిమయములు" (పరమ. 3:10).

## II. <u>ఆ సంఘమునందు ఉన్నవారు కలిగియుండవలసినవి 8 మంచి లక్షణములు (2 పేతు. 1:5-7):</u>

1) విశ్వాసము : బైబిలు బోధించే విశ్వాసము కలిగియుండాలి (యోహా. 14:1)

2) సద్గుణము : మంచి గుణము, బుద్ధి కలిగియుండాలి (హెబ్రీ 12:17)

3) జ్ఞానము : క్రీస్తుప్రభువును కలిగియుండుట (యోహా. 15:3, 1 కొరి. 1:31)

4) ఆశానిగ్రహము : దురాశలను నిగ్రహించుకొనుట (గల. 5:22)

5) సహనము : ఓర్చుకొను స్వభావము కలిగియుండుట (ఫిలి. 4:5, యాకో. 5:7)

6) భక్తి : చక్కటి క్రమశిక్షణతో కూడిన భయము కలిగియుండుట (1 తిమో. 2:1)

7) సహోదర ప్రేమ : "నిన్నువలే నీ పొరుగువానిని ప్రేమించుట" (రోమా 13:8, హెబ్రీ 13:1)

8) దయను అమర్చుకొనుడి అవసరము అయినచోట దయ చూపించుట (ఫిలి. 1:8)

కనుక ప్రియ సహోదరుడా, సహోదరి ఇలాంటి మంచి లక్షణములు కలిగి క్రీస్తు కట్టుకున్న నివాసము అనగా సంఘములో సభ్యునిగా విశ్వాసిగా ఉన్నవా? నీవు స్తంభముగా ఎంచబడ్డావా? (గల. 2:9, ప్రక. 11:4). అట్టి భాగ్యము అందరికి దేవుడు దయచేయును గాక. ఆమెన్.

అందరికి వందనములు

# ఓ జీవన నేస్తమా జాగ్రత్త!-143

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు.

అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడును (మత్తయి 7:7).

ఈ వచనభాగమును మనం చాలాసార్లు చదువుతూనే వుంటాము కానీ దీనిలో వున్న అర్థమును చాలా తేలికగా తీసుకుంటాము.

ప్రభువు చెబుతున్నారు అడుగుడి మీకియ్యబడును అంటే అసలు మనం ఏమి అడగాలి, ఎటువంటి మనస్సుతో అడగాలి అనేది ఒక్కసారి ఆలోచన చేయాలి.

యాకోబుగారైతే మీరడిగినను మీ సుఖబోగముల నిమిత్తమే అడుగుచున్నారు గనుక మీకేమియు దొరకుటలేదు అని చెప్పారు. నిజమే మనం దేవున్ని ప్రార్థనలో అడిగేవన్నియు కూడా శరీరసంబంధమైనవే, లోకసంబంధమైనవాటినే అడుగుచున్నాము కాని ఏ రోజైనా ఆత్మసంబంధముగా నేనెలాగు నా ఆత్మీయ స్థితిని పెంచుకోవాలని ప్రార్థనలో అడుగుతామా అంటే లేదనే చెప్పాలి.

మనము నీతిమంతులమైతే భక్తిగా వుండి దేవున్ని అడిగితే నిజముగా మనము అడగమునుపే మనకు ఏమి కావలెయునో మన పరలోకపు తండ్రికి తెలియును.

మీలో ఏ మనుష్యుడైనను తన కుమారుడు తన్ను రొట్టెను అడిగినయెడల వానికి రాతినిచ్చునా? చేపను అడిగినయెడల పామునిచ్చునా? మీరు చెడ్డవారై యుండియు మీ పిల్లలకు మంచి యీవుల నియ్యనెరిగి యుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి అంతకంటె ఎంతో నిశ్చయముగా మంచి యీవుల నిచ్చును (మత్తయి 7:9-11).

ప్రియసోదరీ చూశారా నిజమైన తండ్రిప్రేమ ఎలాగున వుంటుంటో ఈ భూమిమీద మనకున్న తండ్రులే మనకు ఏమి కావాలో వాటిని ఇచ్చుటకు ప్రయాసపడుతూ వుంటారు.

కొందరు చాలా పేదరికంలో వుండి కూడా కుమారుడు లక్ష రూపాయలు సెల్‌ఫోను

కావాలంటే కొనిస్తున్నారు, అలాగున 3,4 లక్షల రూపాయలు ఖరీదు చేసే బండి కావాలంటే కొనిస్తున్నారు కారణం తన కడుపున పుట్టిన పిల్లలు కనుక వారిని బాధపెట్టకూడదు వారి సంతోషం కోసం మేము బాధపడ్డా పర్వాలేదని అప్పుచేసి మరి వారికోరికలను తీర్చే తండ్రులు ఈ భూమిమీద కోకొల్లలుగా వున్నారు.

ప్రియులారా ఈ భూమిమీద కొంతకాలముండే శరీరసంబంధమైన తండ్రులే మనల్నిగూర్చి ఇంతగా ఆలోచించినప్పుడు మరి మన పరలోకపు తండ్రి మనల్ని గూర్చి ఎంతగా ఆలోచన చేస్తాడు.

మనం ప్రార్థనలో సాధ్యమైనంతవరకు శరీరసంబంధమైన వాటిని అడగపోవుటయే మంచిది. ఒకవేళ మనం ఇంకా మారుమనస్సు పొందవలసి వుంటే వాటిని గూర్చి మనం దేవున్ని అడగాలి, ఎవరిని ద్వేషింపక, అసూయ కలిగియుండక నీతిగా బ్రతికే మారుమనస్సును నాకు ప్రసాదించు తండ్రీ అని మనం ఆయనను ప్రార్థనలో వేడుకోవాలి.

యేసుక్రీస్తు కార్యములు చేయుటకు మనము ఎప్పుడు వెనుకంజ వేయకూడదు. చాలామంది అన్యులుగా వున్నప్పుడు 3 గంటలు సినిమాహాల్లో వుండుటకు ఇష్టపడతారు విందులు వినోదాలకు చాలా సమయాన్ని ఖర్చుచేస్తూ వుంటారు కానీ ప్రభువును నమ్ముకున్న తర్వాత ఆదివారం ఒక్కరోజు 2 గంటలు చర్చిలో కూర్చోవడానికి చాలా ఆపసోపాలు పడుతూవుంటారు.

కారణం మనలో పరిపూర్ణమైనటువంటి దేవునిజ్ఞానం లేకపోవుటచే ఎవరితోను సఖ్యతగా, సమాధానముగా వుండలేకపోవుచున్నాము. ఇక కొందరు ప్రత్యేకంగా బైబిలు క్లాసులు జరుపుకుందాము అంటే వద్దు అని కొందరు చెబుతూ వుంటారు. కారణం వారిలో ఆత్మీయ జిజ్ఞాసలేకపోవుట.

క్రైస్తవులుగా మనం ఎప్పుడు ప్రభువు కార్యములు చేయుటలో ఆసక్తి కలిగివుండాలి. ఎప్పుడు మనం దైవజనులనోటనుండి వచ్చే ఆ దేవుని వాక్యము కొరకు దుప్పి నీటివాగుల కొరకు ఆశించినట్లుగా మనం ఆశించాలి కానీ ఆటంకపరచకూడదు.

అందరును తమ సొంతకార్యములనే చూచుకొనుచున్నారు గాని, యేసు క్రీస్తు కార్యములను చూడరు (ఫిలిప్పీ 2:21).

ప్రియసోదరీ ఒక్కరోజు కూడా ఉల్లిపాయ లేకుండగా మనం వంటచేయము. కారణం అది వుంటేగాని కూరకు రుచి అని ఎంత దూరమైనా వెళ్లి ఆ ఉల్లిపాయలు కొనిక్కొని వచ్చిన తర్వాతనే కూర వండుతాం. ఈ భౌతికమైన ఒక రోజు భోజనం కొరకు మనం ఇంత ఆతురతపడుతుంటే మరి మనం యుగయుగాలు, తరతరాలు వుండబోవు ఆ పరలోకం కొరకు ఎంతగా ప్రయాసపడాలో ఆలోచన చేద్దాం.

***

ప్రసంగ వ్యాసము | కె.జి. కుమార్

## 2 యోహా. 9

క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందునకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచియుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు.

సిద్ధాంతముయొక్క మూలపదము - డాక్ట్రిన్ మరియు డాక్టర్ అనేవి ఒకే లాటిన్ పదమునుండి వచ్చెను (డోసెరె) దీని అర్ధము బోధించడము డాక్టర్ అంటే గురువు మరియు డాక్ట్రిన్ అంటే బోధించడము నేర్చుకొనుట సిద్ధాంతముయొక్క నిర్వచనములు నామవాచకము. ఇది ఏదైనా సమూహము లేదా పాఠశాల ద్వారా అధికారముగా అంగీకరించబడిన నమ్మకము.

బోధ అనగా టీచింగ్ (డాక్ట్రిన్ లేదా ఉపదేశము లేక బోధ, సిద్ధాంతము) దీనిని గ్రీకులో డాగ్మా అనగా టెనెట్, డినామినేషన్, క్రీడ్, బిలీఫ్, అను అర్ధములు గలవు.

క్రీస్తు బోధయందు అధికారమునందు క్రైస్తవులను తర్భీదు పొందిన విధముగా జీవించుట, ఎందుకనగా వారి జీవితము క్రీస్తునందు దాగిఉన్నది.

కొల. **3:3** పైనున్న వాటిమీదనే గాని, భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకొనకుడి, ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడా దేవునియందు దాచబడియున్నది.

1) క్రీస్తు బోధను విడిచి, ముందుకు గాని, వెనుకకు గాని పరిగెత్తకుండా క్రీస్తునందు ముందుకు సాగుట, స్థిరముగా వుండుట.

2) క్రీస్తునందు, ఆయన బోధయందు ఉన్నవారు తండ్రి, కుమారులతో నున్నారు. ఈ వాక్యము (9) సమస్త దుర్బోధలను అట్టి బోధ చేయువారిని ఖండించుచున్నది.

3) ప్రకటన 2:24 అయితే తుయతైరలో కడమవారైన మీతో, అనగా ఈ బోధను అంగీకరింపక సాతానుయొక్క గూఢమైన సంగతులను ఎరుగమని చెప్పుకొను వారందరితో నేను చెప్పుచున్నదేమనగా మీపైని మరి ఏ భారమును పెట్టను.

4) 1 కొరి. 5:9-13 జారులతో సాంగత్యము చేయవద్దని నా పత్రికలో మీకు వ్రాసియుంటిని. అయితే ఈలోకపు జారులతోనైనను, లోభులతోనైనను, దోచుకొనువారితోనైనను, విగ్రహారాధికులతోనైనను, ఏమాత్రమును సాంగత్యము చేయవద్దని కాదు; అలాగైతే మీరు లోకములోనుండి వెళ్లిపోవలసివచ్చును గదా? ఇప్పుడైతే, సహోదరుడనబడిన వాడెవడైనను జారుడుగాని లోభిగాని విగ్రహారాధకుడుగాని తిట్టుబోతుగాని త్రాగుబోతుగాని దోచుకొనువాడుగాని అయియున్నయెడల, అట్టివానితో సాంగత్యము చేయకూడదు భుజింపనుకూడదని మీకు వ్రాయుచున్నాను. వెలుపలి వారికి తీర్పు తీర్చుట నాకేల? (అన్యజనులకు) వెలుపలివారికి దేవుడే తీర్పు తీర్చునుగాని మీరు లోపటివారికి (క్రీస్తునందు వున్న వారికి) తీర్పు తీర్చువారు గనుక ఆ దుర్మార్గుని మీలో నుండి వెలివేయుడి.

5) 2 కొరి. 3:6,14 ఆయనే మమ్మును క్రొత్తనిబంధనకు, అనగా అక్షరమునకు కాదు గాని ఆత్మకే పరిచారకులమవుటకు మాకు సామర్థ్యము కలిగించియున్నాడు. అక్షరము చంపునుగాని ఆత్మ జీవింపచేయును, మరియు వారి మనస్సులు కఠినములాయెను గనుక నేటివరకును పాతనిబంధన చదువబడుచున్నప్పుడు, అది క్రీస్తునందు కొట్టివేయబడెనని వారికి తేటపరచబడక, ఆ ముసుకే నిలిచియున్నది.

6) రోమా 16:17-20 సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టి యుండుడని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. వారిలోనుండి తొలగిపోవుడి. అట్టివారు మన ప్రభువైన

క్రీస్తుకుకాక తమ కడుపునకే దాసులు. వారు ఇంపైన మాటలవలనను, ఇచ్ఛకముల వలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు. మీ విధేయత అందరికిని ప్రచురమైనది గనుక మిమ్మునుగూర్చి సంతోషించుచున్నాను. మీరు మేలు విషయమై జ్ఞానులును, కీడు విషయమై నిష్కపటులునై యుండవలెనని కోరుచున్నాను. సమాధారకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును. మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడైయుండును గాక.

7) 2 థెస్స. 3:14 ఈ పత్రిక మూలముగా మేము చెప్పిన మాటకు ఎవడైనను లోబడని యెడల అతనిని కనిపెట్టి, అతడు సిగ్గుపడు నిమిత్తము అతనితో సాంగత్యము చేయకుడి.

ఉదా: నీవు వినుచున్న బోధ నిన్ను మార్చగలుగుచున్నదా? రోమా 10:17 ఆలాగు కానియెడల నీవు ఆరాధనకు రావడము అవసరమేనా? నిన్ను పరలోకమునకు చేర్చగల బోధను నీవు వినుచున్నావా, నమ్ముచున్నావా? క్రీస్తు బోధ కాకుండా ఏదైనా బోధ నిన్ను పరలోకమునకు చేర్చగలదా? అపొ.కా. 4:12, 1 తిమో. 1:15, 2 తిమో. 3:14, ఫిలి. 2:10-15, యెష. 45:2, యోహా. 12:48-50

2 యోహా. 10 క్రీస్తు బోధ తేనివానికి శుభమని చెప్పవద్దు. మీ ఇంటవద్ద చేర్చుకొనవద్దు. రోమా 16:17, 1 కొరి. 15:11, 2 తిమో. 3:5

2 యోహా. 11 వడైనను ఈ బోధను తేక మీ యొద్దకు వచ్చినయెడల వానిని మీ యింట చేర్చుకొనవద్దు; శుభమనివానితో చెప్పను వద్దు. శుభమని వానితో చెప్పువాడు వాని దుష్టక్రియలలో పాలివాడగును.

3 యోహా. 4 నా పిల్లలు సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నారని వినుటకంటె నాకు ఎక్కువైన సంతోషము లేదు. 1 కొరి. 4:15.

***

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన

**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

స్థలము పరిమితము

**ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి**

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
సెల్: 9849031095, 9441754711
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.in

# బైబిల్ విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

## మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును

### కోర్సు వ్యవధి : 18 నెలలు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

**గమనిక** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి బుక్స్ కొనుక్కున్నట్లైతే రూ.750 అగును లేక ఈ దిగువ బ్యాంక్‌లో రూ.850 బుక్స్ కాస్ట్ + పోస్టేజ్‌కి పే చేసిన యెడల మిమ్ములను జాయిన్ చేసుకొని మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు.

| |
|---|
| **ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ** |
| RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977 |

**Phone Pay or Google Pay No. 9441754711**

**మరియు అడ్రస్ పంపించగలరు**

సెమిష్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము.